May 2017

మే 2017

*Rights without duties make anarchy Duties without rights make slavery*

\- Francis Bacon

# విజిలెంట్

A Monthly Journal of SBISUHC

*Eternal Vigilance is the price of liberty* - Jawaharlal Nehru

## సభ్యుల ఐక్యతే ట్రేడ్ యూనియన్ బలం

కా॥ వి.వి.యస్.ఆర్. శర్మ




విశాఖపట్నం మాడ్యూల్ పరిధిలో ఉన్న అసోసియేట్ బ్యాంకు ఉద్యోగులు SBISUHCలో సభ్యులుగా చేరిన సందర్భంగా ఏప్రిల్ 30, 2017న విశాఖపట్నం మహారాణి పేట బ్రాంచిలో విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా SBISUHC ప్రధాన కార్యదర్శి, ప్రియతమ నేత కా॥ వి.వి.ఎస్.ఆర్.శర్మ హాజరయ్యారు. సమావేశం మొత్తం ఒక పండుగ వాతావరణాన్ని తలపించింది. విశాఖపట్నం మాడ్యూల్ వైస్–ప్రెసిడెంట్ కా॥ శ్రీనివాస్ సభాధ్యక్షత వహించగా, డిప్యూటీ జనరల్ సెక్రటరీ కా॥ ఎన్. సాంబశివరావు, AGSలు కా॥ సుష్మ, కా॥ కుమార్, కా॥ నరేంద్ర ఈ సమావేశానికి విచ్చేశారు.

జనరల్ సెక్రటరీ కా॥ వి.వి.ఎస్.ఆర్. శర్మగారి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. కా॥ శ్రీనివాస్ తన అధ్యక్ష ఉపన్యాసంలో SBISUHC 1969 సం॥లో ఏర్పాటు అయిందని, అప్పటినుండి క్రమశిక్షణకు మారుపేరుగా, మిగతా సర్కిల్స్‌కు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అందువల్లనే SBISUHC కు ఒక ప్రత్యేక చరిత్ర, గుర్తింపు ఉందని తెలిపారు. అదేవిధంగా యూనియన్ తమ సభ్యులపట్ల బ్యాంకింగ్ సంబంధిత సమస్యలే కాకుండా, వ్యక్తిగతంగా కూడ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు.

కా॥వి.వి.ఎస్.ఆర్. శర్మ తన ప్రసంగాన్ని ప్రారంభిస్తూ "ఇంత పెద్ద ఎత్తున కొత్త సభ్యులు నూతన ఉత్తేజంతో పాల్గొన్నందుకు అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియచేశారు. ట్రేడ్ యూనియన్ నాయకత్వానికి, సభ్యులకు మధ్య గ్యాప్ ఉండకూడదనేది ప్రాథమిక సూత్రమని, అప్పుడే యూనియన్ బలంగా ఉంటుందన్నారు. సభ్యుల సమస్యలను ముందుగా వినాలని అప్పుడే సభ్యులకు ధైర్యం కలుగుతుందని తాను మీటింగుల్లో చెప్తుతుంటానని అన్నారు. సమస్య పరిష్కారం అవుతుందా లేదా అని ఆలోచించకుండా టేక్ అప్ చెయ్యాలని, అవసరం మేరకు అపెక్స్ లెవెల్‌కు తీసుకు వెళ్ళాలని అన్నారు. ట్రేడ్ యూనియన్, మేనేజ్‌మెంట్ వేరు వేరు అని గమనించాలన్నారు.

అదేవిధంగా నాయకులకు ఎప్పుడూ ముందుచూపు చాలా అవసరం అని చెపుతూ, 1989 నాటి కంప్యూటరైజేషన్‌ను ఉదాహరణగా పేర్కొన్నారు. ఎస్.బి.ఐ. కస్టమర్లు, బిజినెస్ పరంగా అతిపెద్ద బ్యాంక్. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా 1989 జూన్ 9న మేనేజ్‌మెంట్ కంప్యూటరైజేషన్ ప్రతిపాదన తెచ్చినపుడు, యూనియన్ ఒక ఇంక్రిమెంట్ బెనిఫిట్‌తో పాక్షిక కంప్యూటరీకరణకు ఒప్పుకుంది. మిగతా యూనియన్స్ దీనిని వ్యతిరేకించాయి. మారుతున్న కాలానికి, బ్యాంకింగ్ రంగంలో పోటీని తట్టుకొని నిలవటానికి ఏది అవసరం అని ట్రేడ్ యూనియన్ ముందుగా గుర్తించగలగాలని పేర్కొన్నారు.



నూతన సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ అసోసియేట్ బ్యాంక్ సభ్యులను రెండవ తరగతి పౌరులుగా చూస్తారని ప్రచారం జరుగుతోందని, ఎట్టి పరిస్థితులలోను అలా జరగదని, పైగా కొత్త సభ్యుల పట్ల మరింత ఎక్కువ శ్రద్ధ తీసుకుంటామని అన్నారు.

అసోసియేట్ బ్యాంక్‌లలో కెరీర్ ప్రోగ్రెషన్ స్కీమ్ అమలు చేసే విధానం వేరని, ఎస్‌బిఐ లో పూర్తిగా ఆప్షనల్ అని పేర్కొన్నారు. 1999 సం॥లో బ్యాంకులో అధికారులుగా ప్రమోషన్ అవకాశాలు తక్కువగా వున్న పరిస్థితులలో, ఉదోగుల అభీష్టానికి అనుగుణంగా వారి సోషల్ స్టేచర్ పెంచడం కొరకు మరియు ఎంపవర్‌మెంట్ కోసం యూనియన్ యాజమాన్యాన్ని ఒప్పించి కెరీర్ ప్రోగ్రెషన్ స్కీమ్‌ను తెచ్చిందన్నారు. ప్రతి జూన్ 1వ తేదీకి 10 సం॥ దాటిన వారికి సీనియర్ అసోసియేట్, 20 సం॥ దాటిన వారికి స్పెషల్ అసోసియేట్, 30 సం॥ దాటిన వారికి చీఫ్ అసోసియేట్‌గా ఇన్–క్యాడర్ ప్రమోషన్ ఇవ్వటం జరుగుతుందని, అయితే పోస్టింగ్ బ్రాంచి, వర్కింగ్ రోల్, అలవెన్స్ అమౌంట్ నచ్చితేనే ఉద్యోగులు తీసుకోవచ్చని లేకపోతే ఆప్ట్–అవుట్ చేయొచ్చన్నారు. విలీనం తర్వాత కొత్త సభ్యులకు CPS విషయంలో వన్ టైమ్ ఆప్షన్ ఇవ్వాలని మేనేజ్‌మెంట్‌ను అడిగామని, అది వచ్చే అవకాశంవుందని తెలిపారు.

అసోసియేట్ బ్యాంక్ ఉద్యోగులు ఇప్పటి వరకు సమయపాలన లేకుండా పనిచేశారని, వారి నాయకత్వం కూడా పరిమిత వర్కింగ్ అవర్స్ లేవని చెప్పటం హాస్యాస్పదమన్నారు. APలో అసోసియేట్ బ్యాంకు ఉద్యోగులు 1700 మంది ఉండగా 1650 పైగా SBISUHCలో సభ్యత్వం తీసుకున్నారని, అదేవిధంగా తెలంగాణలో 4,800 మందికిగాను 3300పైబడి మన యూనియన్ సభ్యత్వం తీసుకున్నారన్నారు. నేటికి AP మరియు తెలంగాణలో SBISUHC సభ్యులు 18000 మించి ఉన్నారని తెలిపారు.

10వ ద్వైపాక్షిక ఒప్పందంలో 15% వేతనవృద్ధి సాధించగలిగామంటే అది NCBE, SBISUHC వల్లనే సాధ్యమైందన్నారు. 11వ వేతన ఒప్పందం కోసం ఛార్టర్ ఆఫ్ డిమాండ్స్‌ను మేనేజ్‌మెంట్‌కు ఇవ్వటం జరిగిందని, త్వరలో IBAతో మీటింగ్ ఉందని తెలిపారు. ఈ వేజ్ రివిజన్‌తో సభ్యులకు వీలైనంత ఎక్కువ లాభం, బెనిఫిట్స్ వచ్చే విధంగా NCBEగా కృషి చేస్తామన్నారు.

అసోసియేట్ బ్యాంక్‌లో ఎంప్లాయీస్‌కి పి.ఎఫ్.కాంట్రిబ్యూషన్ లేదని, మెడికల్ ఇన్సూరెన్స్ స్కీం, హౌసింగ్‌లోన్ 12 లక్షలు లిమిట్ ఉందన్నారు. విలీనం సమయంలో మేనేజ్‌మెంట్ ఇచ్చిన ఆఫర్ ప్రకారం, అలాగే ఎస్‌బిఐలో ప్రస్తుతమున్న అన్ని సౌకర్యాలు అసోసియేట్ బ్యాంక్ సభ్యులకు అందేలా కృషి చేస్తామని కా॥ వి.వి.ఎస్.ఆర్. శర్మగారు తెలిపారు. సభ్యులందరూ ఐకమత్యంతో ఏకతాటిపై నిలిచి మన యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని కోరారు.

విశాఖపట్నం డిజిఎస్ కా॥ ఎన్. సాంబశివరావు మాట్లాడుతూ SBISUHCలో పనివిధానం లోకల్ సెక్రటరీ నుండి జనరల్ సెక్రటరీ వరకు ఒక పద్ధతి ప్రకారం ఉంటుందన్నారు. మన యూనియన్‌కు సర్వీసులో ఉన్న నాయకులే నాయకత్వం వహిస్తారని, మనది స్వతంత్ర రాజకీయేతర యూనియన్ అని అన్నారు. క్రింది స్థాయిలో లోకల్ సెక్రటరీలు, జోనల్ సెక్రటరీలు యూనియన్‌కు మూలస్థంభాల వంటి వారని, సభ్యుల సమస్యలను పై నాయకులకు తెలియజేసి, పరిష్కరింపచేయటంలో వీరు కీలకపాత్ర పోషిస్తారన్నారు. కా॥వి.వి.ఎస్.ఆర్. శర్మగారి గురించి తెలియజేస్తూ వారు తన 28వ ఏట యూనియన్ వర్కింగ్ కమిటీలోకి ఎన్నుకోబడ్డారని, మన ప్రియతమ నేత కీ॥శే॥ కా॥ తారక్‌నాథ్‌గారితో కలిసి పనిచేసినందున అపార అనుభవాన్ని సొంతం చేసుకున్నారని తెలియ చేశారు.

హుద్ హుద్ తుఫాను కారణంగా కూలిపోయిన ఆంధ్రాయూనివర్సిటీ స్కూల్ భవనాన్ని జనరల్ సెక్రటరీ కా॥ శర్మగారి చొరవతో దాదాపు రూ.45 లక్షలు ఖర్చుతో 2015 సం॥లో నూతనంగా నిర్మించామని పేర్కొన్నారు.

అనకాపల్లి రీజియన్ ఇన్‌ఛార్జి AGS కా॥ జెఎస్ఆర్‌కె కుమార్ మాట్లాడుతూ 2008లో కొత్త నియామకాల సమయంలో వారికి పాసింగ్ పవర్స్ ఇవ్వాలని ప్రయత్నం జరిగినప్పుడు వారి ఉద్యోగనియమాల (Service Conditions) ప్రకారం ఆవిధంగా ఇవ్వకూడదని వాదించి సరిచేసిన ఘనత SBISUHCదే అన్నారు. డీమోనిటైజేషన్ సమయంలో ఓవర్‌టైమ్ అలవెన్స్ సాధించిన ఘనత కూడ మన యూనియన్‌దే అని తెలిపారు. శ్రీకాకుళం రీజియన్ ఇన్‌ఛార్జ్ AGS కా॥ ఆర్.నరేంద్ర కుమార్ మాట్లాడుతూ అసోసియేట్ బ్యాంకుల విలీనం సమయంలో మన జనరల్ సెక్రటరీగారు సభ్యులను సాదరంగా ఆహ్వానించటం స్ఫూర్తిదాయకమన్నారు. విజయనగరం ఇన్‌ఛార్జ్ AGS కా॥ సుష్మ మాట్లాడుతూ బ్యాంకుల్లో మహిళా ఉద్యోగుల సంఖ్య పెరుగుతోందని, యూనియన్ అన్ని విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారి సమస్యల్ని పరిష్కరిస్తూ, సముచిత స్థానాన్ని కల్పిస్తోందన్నారు. అదే విధంగా మహిళలు కూడ యూనియన్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో విశాఖ మాడ్యూల్ పరిధిలోని రీజనల్ సెక్రటరీలు, లోకల్ సెక్రటరీలు పాల్గొని సభను విజయవంతం చేశారు.

# UNI APRO MANAGEMENT AND EXECUTIVE COMMITTEE MEETINGS 4 - 5 APR 2017 AT SINGAPORE



Members are aware that our All India State Bank of India Staff Federation is affiliated to UN Global Union which is operating in more than 150 countries for the cause of the workers globally.

Asia & Pacific Region of the Unions Network International (UNI) is called as UNI APRO and Our General Secretary Com. V.V.S.R. Sarma is one of the members of its Management and Executive Committees in his capacity as President of All India State Bank of India Staff Federation.

The 30th UNI APRO Management Committee Meeting was held on 4th April 2017 and the 23rd UNI APRO Executive Committee Meeting was held on 4 & 5 April 2017 at Singapore. President of our Federation Com. V.V.S.R. Sarma has attended both the meetings.

The strategic priorities and organising initiatives of these meetings are:

- Promote and facilitate Social dialogue between Management and Union aimed at developing partnership industrial relations to empower unions and facilitate organising activities.
- Continue to support affiliates in their quest to deal with the impact of financial sector reforms, deregulation and privatization.
- Continue with country campaigns to grow Finance Sector employees' unions in India and other Asian Countries.
- Continue Support in the campaign to organize employees into trade unions and develop their capacity to represent members.

It was also extensively discussed in these meetings on the global megatrends that have an impact on the future world of work, the jobs and skills required and the changing patterns and nature of work. Union responses and key areas of concern and key questions that need to be asked were also dealt with elaborately.

Bro. Philip Jennings, General Secretary of UNI Global Union has presented a comprehensive paper on "THE FUTURE WORLD OF WORK" covering the areas of Global trends and impact on jobs, Technological / digital innovations, Artificial intelligence / Machine learning, Job displacements, Data protection and workers, Data driven economy and labour market manifestations, Social and fundamental rights of workers and their skills with a special focus on Artificial Intelligence. Artificial Intelligence (AI) is the broader concept of machines being able to carry out tasks in a way that we humans consider 'smart". AI has the potential to displace workers and jobs is undisputed. UNI Global Union recognises that AI could potentially inflict harm on people and planet. UNI is committed to the people and planet first.

Com. V.V.S.R. Sarma has presented a Power Point Presentation to the members of the meeting on the recent "DEMONETISATION" in our country and it was received with utmost attention and interest. The Committee has praised Com. V.V.S.R. Sarma for appraising the members on this vital development in India and applauded the excellent way it was presented.

We are happy to inform all the members that our General Secretary Com. V.V.S.R. Sarma has been nominated by UNI APRO to the Resolutions Committee for the UN World Congress which will be held in 2018 at Liverpool.



# బ్యాంకింగ్ వ్యవస్థకు ఆందోళనకరంగా తయారైన సైబర్ భద్రత

ఇటీవలికాలంలో సైబర్ సెక్యూరిటీ అనే పదం బ్యాంకర్లను విపరీతమైన ఆందోళనకు గురిచేస్తోంది. ఆర్.బి.ఐ. డిప్యూటీ గవర్నర్ ఎస్.ఎస్.ముంద్రా ఇదే అంశం మీద మూడు నెలలకాలంలో మూడు సమావేశాల్లో ప్రసంగిస్తూ తమ ఆందోళనను వ్యక్తం చేశారు. 1.4 బిలియన్లకు పైగా బ్యాంక్ ఖాతాలు సైబర్ దాడులకు గురయ్యే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయనీ అయితే ఈ విషయంలో బ్యాంకులు తమ ఖాతాదారుల ప్రయోజనాల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకొనడంలో విఫలమౌతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం అటుంచి రెగ్యులేటర్‌కు సకాలంలో నివేదికలు కూడా పంపడంలేదని ఆయన తెలిపారు.

ప్రపంచంలోనే అగ్రస్థాయి కంప్యూటర్ భద్రతా కంపెనీల్లో ఒకటయిన ఆర్.ఎస్.ఏ. మీద మార్చి 2011లో హ్యాకర్లు దాడి జరపడంతో కంప్యూటర్ భద్రతా కంపెనీకే రక్షణ కరువైతే మిగతా సంస్థల మాటేమిటి? అన్న భయాందోళనలు మొదలయ్యాయి. 2014 వేసవిలో ప్రపంచంలోనే అతిపెద్దబ్యాంక్ జె.పి.మోర్గాన్ ఛేజ్ మీద జరిగిన సైబర్ దాడికి 26 మిలియన్ వ్యక్తిగత ఖాతాలు, 7 మిలియన్ వాణిజ్య ఖాతాలు గురైనట్లు తెలియడంతో పరిశ్రమలో ప్రకంపనలు మొదలయ్యాయి. కంప్యూటర్ భద్రతకోసం సాగే ఈ యుద్ధం ఎప్పటికీ అంతమయ్యేది కాదనిపిస్తోంది. జె.పి.మోర్గాన్ ప్రస్తుతం ప్రతి ఏటా 600 మిలియన్ డాలర్లు సైబర్ సెక్యూరిటీ నిమిత్తం ఖర్చు చేస్తోంది. గత 6 నెలలకాలంలో 12బ్యాంకులు హ్యాకర్ల దాడులకు గురైనట్లు 3.2 మిలియన్ కార్డుల వివరాలు లీకయినట్లు భారతీయ బ్యాంకింగ్ పరిశ్రమ కూడా అయిష్టంగానే తెలిపింది.

బ్యాంకులు తమ సైబర్ భద్రతా వ్యవస్థను పటిష్టవంతం చేసుకోనట్లయితే అన్ని బ్యాంకుల మీద సైబర్ దాడులు జరుగుతాయనే విషయంలో తమకు ఎలాంటి సందేహంలేదని అంతర్జాతీయ ఫైనాన్షియల్ మేనేజింగ్ కంపెనీ "స్విఫ్ట్" స్పష్టం చేసింది. సైబర్ ప్రమాదం భవిష్యత్తులో మరింత తీవ్ర రూపం ధరించబోతోందని కూడా హెచ్చరించింది. ఇంతవరకూ సైబర్ దాడుల సంఖ్య తక్కువగానే ఉండవచ్చు. జరిగిన దాడులు కూడా మొత్తం పరిశ్రమనుకానీ ఒక బ్యాంక్‌నుగాని గట్టిగా దెబ్బతీసే స్థాయిలో లేకపోవచ్చు. కానీ ఇటీవల బంగ్లాదేశ్ కేంద్రీయ బ్యాంక్ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించి పోవడం గమనిస్తే భవిష్యత్తులో ఆ ముప్పును తేలికగా తీసుకోడానికి వీలులేదని చెప్పవచ్చు. సైబర్ దాడుల ఫలితంగా బ్యాంకుల వెబ్‌సైట్ స్వరూపమే మారిపోయి బ్యాంకుల దైనందిన కార్యకలాపాలుకూడా నిర్వహించలేని పరిస్థితి ఎదురుకావచ్చని గ్లోబల్ రిస్క్ కన్సల్టెన్సీ సంస్థ వివరించింది.

ఈ పూర్వరంగంలో భారతీయ బ్యాంక్‌ల పరిస్థితికూడా ఏమాత్రం భరోసా కల్పించేదిగాలేదు. సైబర్ భద్రతా సన్నద్ధత గురించి పరిశీలించడానికి ఆర్.బి.ఐ. ఒక స్టాండింగ్ కమిటీని నియమించింది. చాలా సందర్భాల్లో బ్యాంకులు చాలా అనాలోచితంగా, దూరదృష్టిలేకుండా స్పందించాయి. సైబర్ దాడులను నిరోధించడంలో నిత్యజాగరూకత, సమాచార మార్పిడి, ప్రముఖ పాత్ర పోషిస్తాయని అందరూ అంగీకరిస్తున్నారు. అయితే ఈ ప్రధాన విషయాన్నే బ్యాంకులు విస్మరిస్తున్నాయి అని రిజర్వ్‌బ్యాంక్ డిప్యూటీ గవర్నర్ ఎస్.ఎస్.ముంద్రా అభిప్రాయపడ్డారు. సైబర్ దాడులను గుర్తించిన 6 గంటలలోగా వాటిని తనకు నివేదించాలని రెగ్యులేటర్ ఆదేశించినప్పటికీ బ్యాంకులు ఆపని చేయడంలేదు. ఏప్రిల్ 2013, నవంబర్ 2016 మధ్యకాలంలో భారతదేశంలో 5 పెద్ద బ్యాంకులు 485కోట్ల రూపాయలు నష్టపోయాయి. ఆ మొత్తంలో 56 శాతం నెట్ బ్యాంకింగ్ చోరీలు, కార్డ్ క్లోనింగ్ ద్వారానే నష్టపోయినట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ గణాంకాల ద్వారా తెలుస్తోంది. సైబర్ దాడుల ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టి, దాడుల వ్యూహాన్ని అర్థం చేసుకుని హెచ్చరించే కేంద్రీకృత రిపాజిటరీ మనదేశంలో ఏర్పాటు కాలేదని ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ అండ్ డిస్ప్యూట్ సర్వీసెస్ భాగస్వామి శ్రీవాత్సవ తెలిపారు. పాశ్చాత్యదేశాల్లో లాగా సైబర్ దాడులను రిపోర్ట్ చేసే యంత్రాంగం మనదేశంలో లేదు. గతంలో చాలా సందర్భాలలో మనదేశంలో సంస్థలు సైబర్ దాడులను కప్పి పుచ్చి ఏమీ జరగనట్లే వ్యవహరించాయి. సైబర్‌దాడులను నిరోధించాలంటే ఆధునిక భారీమొత్తాలను అత్యాధునిక సాంకేతిక విజ్ఞానాన్ని సొంతం చేసుకోవడానికి ఖర్చుచేయాల్సి ఉంటుంది. ప్రపంచస్థాయిలో బ్యాంకులు వార్షిక సాంకేతిక వ్యయాల్లో 12-15% సైబర్ భద్రతకోసమే ఖర్చు చేస్తున్నాయి. మనదేశంలో పెద్దబ్యాంకులు కూడా సైబర్ భద్రత నిమిత్తం రెండు మిలియన్ డాలర్లు కూడా కేటాయించడంలేదు.

అమెరికాలో 80% బ్యాంక్ ట్రాన్సాక్షన్స్ డిజిటల్‌గానే సాగుతున్నాయి. మనదేశంలో పెద్దనోట్లరద్దుకంటే ముందు 6.7%లోపే ఉన్నాయి. అందువల్లే మన బ్యాంకులు సైబర్ భద్రతకోసం పెద్దమొత్తంలో ఖర్చు చేయడానికి సిద్ధంగాలేవు. లక్షలాది

డాలర్లు ఖర్చు చేసినంత మాత్రాన పూర్తిస్థాయి సైబర్ భద్రత లభిస్తుందన్న గ్యారంటీ కూడా లేదు. గతంలో ఎన్నడూ ప్రయాణం చేయని కొత్తమార్గంలో సముద్రయానం చేయడం లాంటిది. సైబర్ సెక్యూరిటీ వ్యవహారం, సైబర్ భద్రత విషయంలో బ్యాంకులు వ్యాధిని నయం చేయడంకంటే వ్యాధినిరోధానికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆర్.బి.ఐ. బ్యాంకులను హెచ్చరించింది. “మనమందరం హ్యాకింగ్‌కు గురయ్యే ఉన్నాం. అయితే మనకావిషయం తెలుసా? లేదా? అన్నదే ముఖ్యం” అని ఒక ఐ.టి. నిపుణుడు వ్యాఖ్యానించాడు. ఈ వ్యాఖ్యకొంచెం అతిశయోక్తిలా అనిపించినా అజాగ్రత్తగా ఉండడం కంటే ఆ వ్యాఖ్యను ఆమోదించి తగినన్ని ముందు జాగ్రత్తలు తీసుకొనడమే మంచిదని ఆర్.బి.ఐ. మాజీ గవర్నర్ రఘురాం రాజన్ తెలిపారు.

## HAVE HIGH BLOOD PRESSURE ? MIGHT BE A CASE OF MISDIAGNOSIS

**Highlights**

- It is condition where your blood pressure crosses the normal limit.
- If untreated, it may lead to heart disease and stroke.
- Shockingly, almost 20% of the cases might be misdiagnosed.

High blood pressure or hypertension is a condition where your blood pressure crosses the normal limit of 140/90. If untreated, it may lead to heart disease and stroke. It can be dangerous as it makes your heart work harder to pump out the blood. Excessive consumption of salt, an unhealthy diet, obesity, lack of physical activities and stress are some of the common causes of high blood pressure. For most of us, our lifestyle resonates with one or more of the above factors which is why it is not surprising that high blood pressure is affecting the young and the old alike.

While high blood pressure is turning out to be common and more and more people are getting diagnosed, a new study reveals something rather shocking. As per a study, published in the journal Canadian Family Physician, almost 20% of the people who are being treated for high blood pressure may not really have it! Researchers of the study believe that it might be a case of misdiagnosis as a result of doctors using manual devices to measure blood pressure.

To prove their point, they conducted a survey among Canadian family doctors in 2016 which revealed that 52% of the 769 respondents used a manual tensiometer to measure blood pressure. Only 43 per cent used an automatic device. The manual devices that measures blood pressure is considered to use a dated technology that often leads to errors and misdiagnosis.

"About 20 per cent of people receiving treatment for hypertension don't actually have a problem and do not need medication. This is due mainly to the fact that their blood pressure was improperly measured. Clinicians should use automatic devices," said lead author Janusz Kaczorowski, Professor at Universite de Montreal in Canada.

It is recommended to use automated devices to measure high blood pressure because they tend to eliminate something known as the white-coat syndrome in which a person may report higher levels of blood pressure due to the stress of being in a doctor's office and human interaction. The correct diagnosis of high blood pressure can definitely help in reducing the incidence of heart disease.

High blood pressure can be effectively managed with the help of a good diet and regular exercises. People are also advised to keep a check on their salt intake. According to Wellness Expert, Preeti Rao, certain home remedies like lemon, watermelon seeds and garlic can help lowering high levels of blood pressure, though, you must always consult your doctor before changing or altering your medicines and opting for a natural remedy.

## VIGILANT - CARTOON



## WOW-WOMAN OF WONDER

### LISA RAY



More Beautiful for Having Been Broken : Lisa Ray's journey through tragedy and fame.

"Don't observe your wounds and cracks with any sort of regret, but instead decorate them with gold."

She fought and conquered. Now, cancer survivor actress Lisa Ray wants to put all adversities behind her to re-engage with life. The 39-year-old model-turned-actress who was diagnosed with multiple myeloma in June 2009, a cancer of the white blood cells, says that she is happy to have overcome such a tough phase of life.

**Feel privileged to work in Bollywood**

Imagine having a successful career as a model and actor in Bollywood and Hollywood with a life full of excitement and media attention. And then suddenly; being plunged from the limelight into the darkness. That was what happened to the beautiful Lisa Ray; but she refused to bow before her dreaded illness and came out a survivor and an inspiration to all cancer patients.

Lisa Ray's real life story runs like a Bollywood plot. An internationally acclaimed performer, philanthropist and actor with a reputation for taking on challenging issue-oriented films, Lisa was raised in Canada by an Indian father and a Polish mother. While on vacation in India, she was discovered by the modeling world and went on to become not only one of the most successful cover models in India but also an acclaimed, award-winning actor who starred in Canada's Oscar-nominated film Water.

During the summer of 2009, Lisa scanned for multiple myeloma (a type of cancer). "I knew something was wrong for a long time, but I was such a triple type A personality that nothing less than a diagnosis of cancer would have made me make the changes in life that were needed," says Lisa. She was in shock initially, which was followed by denial but she never lost hope and tried to transform the experience into something which could help others.

"My father's love and support were unconditional and overwhelming. He slept in my hospital room in a cot while I was going through my stem cell transplant. I owe this remarkable man everything," Lisa says. Besides this, the love and support she received from people around the world – particularly India – motivated her to overcome myeloma. "I believe in the power of prayers," she emphasises.

Lisa has a basic belief that life is for her; not against her. "I'm stubborn. It never occurred to me that I might die; however, I knew it was not going to be easy. I worked hard – using meditation, positive affirmations and healers to reframe my cancer as an experience from which a lesson had to be learnt. I didn't think of it as a bout of bad karma or a death sentence," she says.

In July 2010, Lisa was finally declared a survivor. Beating myeloma isn't easy but it is possible, stresses Lisa. Going through treatment was very tough at times but humour and writing helped. "And sometimes just crying and letting my grief out helped too," she adds. She also researched a lot about alternative therapies and approaches to healing as well as letting her grief out; all of which helped as well.

When asked how she feels about beating cancer and bouncing back into her earlier avatar, Lisa says, "I simply feel more comfortable with myself. Work and validation is not important. I have always marched to my own tune. I think you have to look inside yourself to find your truth and passion. I love acting but it is not the be all and end all of my life. I love writing as well as entrepreneurial activities. Remember I've been working since I was 16 and it is very hard to have such a long career in this business. I think what I am doing right is making up my own rules as I go along," she says.

"At times I feel I've packed several lifetimes of experiences into this current life, and perhaps I should take it easy now. But then there's always something fresh to explore," she adds. At present, she is juggling her yoga studio in Toronto, investing in properties around the world, renovating a home in Mumbai, working on an upcoming film and writing a column for DNA; besides modelling and giving inspirational talks entitled 'More Beautiful for Having Been Broken'.

She's also the global brand ambassador for Insight Vacations and promotes travel in India. Her national cancer campaign – Beauty Gives Back – has just been launched in Canada.

Besides all this, Lisa has been doing a lot of awareness and fund raising for cancer patient in Canada over the last few years. However, she feels even more work needs to be done in India. "I'm speaking to several individuals about a Cancer Institute and we are formulating a vision first," she adds. Basically spreading awareness has become part of the fabric of her life. She sees it as paying it forward as so many people helped her during her treatment.

Lisa is also working on her book which is to be published by Harper Collins and touches on her life experiences. Describing her reason behind writing the book she says, "I believe I'm a writer at heart but it was my diagnosis that prompted me to write 'The Yellow Diaries' and that was so well received that I was offered this publishing deal."

Writing, acting, travelling, Cancer Institute, spending time with her hubby in Hong Kong and babies are on Lisa's future plans.

**K. Shravya Rav,** Vigilant Committee Member

## PUT MORE OF PENSION FUNDS IN EQUITY : REPORT

A joint report by Crisil and the pension regulator PFRDA pitched for greater allocation of pension monies into equity, saying the current system is skewed towards debt. It also recoommended great focus on voluntary pension to increase the pension coverage for the country's gargantuan unorganised sector.

The government, the report said, could also look at providing flexible payment and withdrawal options for the sector and give monetary incentives for the lower-income strata to join pension schemes, while also devising exclusive pension scheme for women.

Calling for an improvement in asset allocation by pension fund managers, the report titled, 'Financial security for India's elderly — the imperatives,' said, "Pension system (in the organised sector) is skewed towards debt, compared with global peers, which are strongly invested in equity. The debt skew is despite the demographic advantage the country has and is expected to enjoy over a long term. The young population has a long-term investment horizon, which calls for greater allocation to a long-term asset class such as equity for wealth creation, to meet the needs in sunset years."

The government could also look at auto enrolment of people who are part of the 'employee–employer' set up but are not covered due to various reasons, it added. Every fifth Indian will be 60 plus by 2050 and the country should popularise pension products, make personal finance part of education curriculum and incentivise intermediaries to increase product penetration, according to the report.

The defined benefit pension framework is now being slowly diminished. While countries such as France moved completely to defined contribution, India too adopted defined contribution system in 2004 for central government staff and is in the process of extending the same to the private sector. The National Pension System was initially opened for government employees and eventually for all. The NPS subscriber base is close to 1.6 crore at present, much below potential.

Many analysts have pointed out that an exempt-exempt-exempt (EEE) tax status for NPS, similar to how EPF is treated, will help expand the NPS subscriber base. Only 13% of household savings went into provident/pension funds in 2015-16 compared with 44% into deposits, the PFRDA-Crisil report said. At the same, the single-most hurdle for the country is lack of penetration of pension products despite options such as pension plans from mutual funds and insurance companies being available. This affects the unorganised sector the most which makes up 82.7% of the total employed population of the country.

The report highlighted declining support of traditional families. The average Indian household size has come down to 4.45 members per family in 2011 from 4.67 in 2001.

*Courtesy :* **Financial Express**

## e-CIRCULARS ISSUED DURING APRIL - 2017

REVISION IN SERVICE CHARGES W.E.F 01.04.2017
NBG/BOD-GB/1/2017 - 18 DATED 1/4/2017

MANAGEMENT OF NON MICR CLEARING HOUSE EXPRESS CHEQUE CLEARING SYSTEM (ECCS): RENEWAL OF AMC CHARGES
NBG/BOD-AB/2/2017 - 18 DATED 1/4/2017

QUOTING OF PERMANENT ACCOUNT NUMBER (PAN)/ OBTENTION OF FORM 60 IN DOCUMENTS RELATING TO BANKING TRANSACTIONS IN COMPLIANCE WITH INCOME TAX ACT/RULES AND RBI GUIDELINES
NBG/BOD-KYC/3/2017 - 18 DATED 1/4/2017

REHBU: HOME LOAN TAKEOVER CAMPAIGN WAIVER OF PROCESSING FEE FROM 01.04.2017 TO 30.06.2017
NBG/RE,H&HD-HL CAMPA/2/2017 - 18 DATED 3/4/2017

CERTIFICATION COURSE IN DIGITAL BANKING INTRODUCED BY IIBF: REIMBURSEMENT OF COST OF COURSEWARE & EXAMINATION FEES AND PAYMENT OF HONORARIUM
CDO/STU-COURSES/1/2017 - 18 DATED 5/4/2017

FITMENT FORMULA ON PROMOTION FROM CLERICAL CADRE TO OFFICERS' CADRE OFFICERS PROMOTED ON OR AFTER 01.11.2012
CDO/P&HRD-IR/1/2017 - 18 DATED 7/4/2017

STAFF: OFFICER MODIFICATION IN EXISTING POLICY OF RURAL & SEMI-URBAN (RU/SU) POSTINGS OF OFFICERS IN THE BANK TO BE EFECTIVE FROM PY 2017-18
CDO/P&HRD-CM/3/2017 - 18 DATED 10/4/2017

FINANCIAL INCLUSION BUSINESS CORRESPONDENT (BC) CHANNEL OPENING OF NEW ACCOUNTS WITH AADHAAR AS KYC DOCUMENT
RABG/RB-AC-AC/1/2017 - 18 DATED 11/4/2017

FINANCIAL INCLUSION SAVINGS BANK CUM OVERDRAFT - MUDRA LOAN UPTO RS.5000/- IN PMJDY ACCOUNTS MODIFICATION IN INTEREST RATE
RABG/RB-AC-AC/3/2017 - 18 DATED 13/4/2017

SUMMARY OF E-CIRCULARS ISSUED- FY 2016-17 HUMAN RESOURCES DEPARTMENT
CDO/P&HRD-CM/4/2017 - 18 DATED 13/4/2017

SHIFTING OF PAYMENT AND PROCESSING OF PENSION FROM CENTRALISED STAFF PENSION PROCESSING CELL(CSPPC) TO HRMS
CDO/P&HRD-PPFG/5/2017 - 18 DATED 13/4/2017

AADHAAR SEEDING IN MULTIPLE BANK ACCOUNTS MODIFIED APPLICATION FOR LINKING AADHAAR NUMBER TO BANK ACCOUNT/ CONSENT FOR AADHAAR BASED AUTHENTICATION
RABG/RB-AC-AC/6/2017 - 18 DATED 18/4/2017

ASSOCIATE BANKS MERGER WITH SBI TELLER CAPABILITY OF EMPLOYEES/OFFICERS IN ERSTWHILE ASSOCIATE BANKS
CDO/P&HRD-IR/7/2017 - 18 DATED 24/4/2017

INDUSTRIAL DISPUTES ACT, 1947 DECLARATION OF BANKING INDUSTRY AS A PUBLIC UTILITY SERVICE
CDO/P&HRD-IR/8/2017 - 18 DATED 24/4/2017

CENTRALISATION OF BRANCH DATA IN CBS
NBG/BRNWM-BRANCHES/1/2017 - 18 DATED 27/4/2017

## FASCINATING FACTS

- Ants never sleep!
- When the moon is directly overhead, you will weigh slightly less.
- Alexander Graham Bell, the inventor of the telephone, never called his wife or mother; because they were both deaf.
- An ostrich's eye is bigger than its brain.
- "I Am" is the shortest complete sentence in the English language.
- Babies are born without knee caps – actually, they're made of cartilage and the bone hardens, between the ages of 2-6 years.
- Happy Birthday (the song) is copyrighted.
- Butterflies taste with their feet.
- A "jiffy", is an actual unit of time for 1/100th of a second.
- It is impossible to sneeze with your eyes open.
- Leonardo Da Vinci invented the scissors.
- Minus 40° Celsius, is exactly the same as minus 40° Fahrenheit.
- Shakespeare invented the words "assassination"and "bump".
- Stewardesses is the longest word typed with only the left hand.
- Elephants are the only animals that cannot jump.
- The names of all the continents end with the same letter that they start with.
- The sentence, "The quick brown fox jumps over the lazy dog" uses every letter in the English language.
- The shortest war in history was between Zanzibar and England in 1896. Zanzibar surrendered after 38 minutes.

**Members may send their suggestions / contributions to the Editor, Vigilant either by post to Union Office or through e-mail ID : sbisuhc.vigilant@gmail.com**

Editor, Printed & Published by : V.V.S.R. SARMA, General Secretary, SBISUHC, C/o. SBI Buildings, Bank Street, Hyderabad-500 095.
Printed at : Mallikarjuna Press, Hyderabad - 500 029.